నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
8 జనవరి 2025
పేజీలు 8

### మోదీకి కువైట్ పురస్కారం

ప్రధాని మోదీకి కువైట్ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్' ప్రకటించింది. గతంలో ఈ పురస్కారం అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ బుష్, బ్రిటన్ రాజు ప్రిన్స్ చార్లెస్ వంటి విదేశీనేతలకు మాత్రమే లభించింది. ఈ పురస్కారంతో మోదీకి అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటి వరకు లభించిన అత్యున్నత పురస్కారాల సంఖ్య 20కు చేరుకుంది.

# జాతీయ మురికివాడల అభివృద్ధి పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

గ్రూప్స్ ప్రత్యేకం ఎకానమీ

## పట్టణ పేదరికం - నిర్మూలన పథకాలు



**ఎస్ఈఈయూవై (సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ టు ది ఎడ్యుకేషనల్ అన్‌ఎంప్లాయ్‌మెంట్) - విద్యావంతులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకం**

- ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 1983-84లో ప్రవేశ పెట్టారు
- విద్యావంతులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి
- మెట్రిక్యులేషన్ గాని అంతకంటే ఎక్కువ గాని విద్యార్హతలు కలిగి 18-35 సంవత్సరాల మధ్య వయసు ఉండి కుటుంబ ఆదాయం రూ.10,000 కంటే తక్కువ ఉండి నిరుద్యోగులుగా ఉన్న యువకులకు ఈ పథకం వర్తింపజేశారు.
- అర్హత గల యువకులకు పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయడానికి రూ.35,000 మించకుండా రుణ సౌకర్యం లభిస్తుంది.
- రుణంలో 25 శాతం మూలధన సబ్సిడీ ఉంటుంది.
- ఈ పథకాన్ని 1993, ఏప్రిల్ 1న ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన పథకంలో విలీనం చేశారు.

**పట్టణ పేదలకు స్వయం ఉపాధి కార్యక్రమం (ఎస్ఈపీయూపీ- సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రామ్ ఫర్ అర్బన్ పూర్)**

- ఈ పథకాన్ని 1992-93లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.
- పట్టణ పేదలకు స్వయం ఉపాధి శిక్షణ, రుణాలు, సబ్సిడీలు అందించడం.
- ఈ పథకాన్ని నెహ్రూ రోజ్‌గార్ యోజన పథకంలో విలీనం చేశారు.

**నెహ్రూ రోజ్‌గార్ యోజన (ఎన్ఆర్‌వై)**

- ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 1989, అక్టోబర్‌లో ప్రవేశ పెట్టింది. ఈ పథకంలో కేంద్రం వాటా 60 శాతం, రాష్ట్రం వాటా 40 శాతం.
- పట్టణ నిరుద్యోగిత, అల్ప నిరుద్యోగితలను నిర్మూలించి ఉద్యోగిత ద్వారా పేదరికాన్ని నిర్మూలించడం ఈ పథకం లక్ష్యం.
- ఈ పథకంలో మూడు ఉప పథకాలు ఉన్నాయి. అవి..

1) **పట్టణ సూక్ష్మ సంస్థల పథకం (స్కీమ్ ఆఫ్ అర్బన్ మైక్రో ఎంటర్‌ప్రైజెస్- ఎస్‌యూఎంఈ)**

- 1990, ఆగస్టు 15న ఈ పథకాన్ని ప్రారంభించారు. చిన్న చిన్న సంస్థలు నెలకొల్పుకోవడానికి పట్టణ పేదలకు విత్త సహాయం అందించడమే దీని లక్ష్యం.

2) **పట్టణ వేతన ఉద్యోగిత పథకం (స్కీమ్ ఆఫ్ అర్బన్ వేజ్ ఎంప్లాయ్‌మెంట్- ఎస్‌యూఎంఈ)**

- నగరాలు, పట్టణాలు, ఉప నగరాల్లో నివసించే పేదవారికి ఉపాధి కల్పించడం ఈ పథకం లక్ష్యం.

3) **గృహ నిర్మాణం, గృహ వసతి మెరుగుదల పథకం (స్కీమ్ ఆఫ్ హౌసింగ్ అండ్ షెల్టర్ అప్‌గ్రెడేషన్-ఎస్‌హెచ్‌ఏఎస్‌యూ)**

- ఒకటి నుంచి 20 లక్షల జనాభా ఉన్న నగరాలకు ఈ పథకాన్ని వర్తింపజేశారు. గృహ వసతి మెరుగుపరచడానికి సంబంధించిన కార్యక్రమాల ద్వారా పేదలకు ఉపాధి కల్పించడం ఈ పథక లక్ష్యం.
- ఈ మూడు ఉప పథకాలతో కూడిన నెహ్రూ రోజ్‌గార్ యోజన పథకం కింద ఏటా 10 లక్షల మంది పట్టణ నిరుపేదలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశం.
- 30 శాతం మహిళలకు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ వారికి ప్రాధాన్యం ఇచ్చారు.
- ఎన్ఆర్‌వైను 1997, డిసెంబర్ 2న స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన (ఎస్‌జేఎస్ఆర్‌వై- స్వర్ణ జయంతి పట్టణ ఉపాధి పథకం)లో విలీనం చేశారు.

**అర్బన్ బేసిక్ సర్వీసెస్ ఫర్ పూర్ (పేదలకు పట్టణ మౌలిక సేవల పథకం)**

- ఈ పథకాన్ని 1990-91లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. పట్టణ మురికివాడల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు.
- ఈ పథకాన్ని 1997, డిసెంబర్ 1న స్వర్ణ జయంతి పట్టణ ఉపాధి పథకంలో విలీనం చేశారు.

**ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన (పీఎంఆర్‌వై)**

- 1993, అక్టోబర్ 2 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించారు. మొదట ఈ పథకం పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అమలు చేశారు. 1994, ఏప్రిల్ నుంచి దేశం మొత్తానికి వర్తింపజేశారు.
- పారిశ్రామిక, సేవ, వ్యాపార రంగంలో అతి చిన్న సంస్థలకు 7 లక్షల వరకు నెలకొల్పడం ద్వారా 10 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించింది.
- ఒక వ్యక్తి సొంతంగా సంస్థను నెలకొల్పదలిస్తే రూ. లక్ష వరకు రుణం మంజూరు చేస్తారు.

**ప్రధాన మంత్రి సమగ్ర పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (ప్రైమ్ మినిస్టర్ ఇంటిగ్రేటెడ్ అర్బన్ పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రామ్-పీఎంఐయూపీఈపీ)**

- ఈ పథకాన్ని 1995లో ప్రారంభించారు.
- నిరుద్యోగులు స్వయం ఉపాధి కింద పారిశ్రామిక, వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసుకోవడానికి ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తుంది.
- రూ. లక్ష వరకు అయ్యే వ్యయంలో 25 శాతం లబ్ధిదారుడు భరించాలి. ప్రాజెక్ట్ వ్యయంలో 15 శాతం వరకు సబ్సిడీ ఇస్తారు.
- ఉపాధి కల్పన, నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యాలతో పాటు పరిసరాల అభివృద్ధి, గృహ వసతి మెరుగుపరచడం, సమాజంలో సాధికారత పెంపొందించడం మొదలైన సాంఘిక లక్ష్యాల సాధన కూడా ఈ పథకం లక్ష్యం.

**స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన (ఎస్‌జేఎస్ఆర్‌వై)**

- ఈ పథకంలో నెహ్రూ రోజ్‌గార్ యోజన, పట్టణ పేదల మౌలిక సేవల పథకం (యూబీఎస్‌పీ), ప్రధాన మంత్రి సమగ్ర పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమాలను ఈ పథకంలో విలీనం చేశారు. ఈ పథకాన్ని దేశంలోని అన్ని పట్టణాలకు వర్తింపజేశారు.
- దీనిలో కేంద్రం వాటా 75 శాతం, రాష్ట్రం వాటా 25 శాతం. ఈ పథకంలో రెండు ఉప పథకాలు ఉన్నాయి. అవి..

1) **పట్టణ స్వయం ఉపాధి పథకం (అర్బన్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రామ్- యూఎస్ఈపీ)**

- దీనిలో కింది అంతర్భాగాలు ఉన్నాయి.

ఎ. స్వయం ఉపాధి సంస్థలను నెలకొల్పడానికి పట్టణ పేద ప్రజలకు వ్యక్తిగతంగా అందించే సహాయం

బి. స్వయం ఉపాధి సంస్థలను నెలకొల్పడానికి పట్టణాల్లోని పేద మహిళలకు బృందాలను అందించే సహాయం.

ఈ ఉప పథకాన్ని డ్వాక్రా అంటారు.

సి. పట్టణ ఉపాధి పథకంతో సంబంధం ఉన్న వ్యక్తులకు, లబ్ధిదారులకు వృత్తి, నిర్వహణ పరమైన నైపుణ్యాలను అందించడానికి మెరుగుపరచడానికి శిక్షణ ఇవ్వడం.

బి. పట్టణ వేతన ఉపాధి కార్యక్రమం (అర్బన్ వేజ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రామ్-యూడబ్ల్యూఈపీ)

- స్థానిక సంస్థల పరిధిలో పేదరికపు గీత కింద నివసించే వారికి మాత్రమే వర్తిస్తుంది. సాంఘికంగా ఆర్థికంగా ఉపయోగపడే ప్రభుత్వ ఆస్తుల నిర్మాణానికి వారి సేవలు ఉపయోగిస్తారు.

**మురికివాడల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పథకాలు**

**జాతీయ మురికివాడల అభివృద్ధి కార్యక్రమం (నేషనల్ స్లమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్- ఎన్ఎస్‌డీపీ)**

- ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 1996, ఆగస్టులో ప్రారంభించింది. నీటి సరఫరా, వరద రహదారులు, వీధి దీపాలు మొదలైన సదుపాయాలు కల్పించడం, సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం, ప్రాథమిక విద్య, అనియత విద్య, వయోజన విద్య, ప్రసూతి సేవలు, పిల్లల ఆరోగ్య సేవలు, ప్రాథమిక ఆరోగ్యం, టీకాలు వేయడం, గృహవసతి మొదలైన సేవలు అందించడం ఈ కార్యక్రమంలో భాగం. 2005-06 నుంచి ఈ పథకాన్ని నిలిపివేశారు. దీని స్థానంలో సమగ్ర గృహ నిర్మాణం, మురికివాడల అభివృద్ధి కార్యక్రమాన్ని (ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ అండ్ స్లమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) ప్రవేశ పెట్టారు.

**వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన (వీఏఎంబీఏవై)**

- ఈ పథకాన్ని 2001, డిసెంబర్ 2న ప్రారంభించారు. పట్టణ మురికివాడల్లో నివాసముంటూ దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తూ గృహవసతి లేని వారి కోసం ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. వారి గృహాలు నిర్మించడం లేదా మెరుగుపరచడం ఈ పథకం ఉద్దేశం.
- నిర్మల్ భారత్ అభియాన్ అనే ఉపపథకం ద్వారా సామాజిక మరుగుదొడ్లు నిర్మించడం కూడా ఈ కార్యక్రమంలో ఒక భాగం. కేంద్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన 50 శాతం సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి.
- ఈ పథకాన్ని 2005, డిసెంబర్ 5 నుంచి సమగ్ర గృహ నిర్మాణం, మురికివాడల అభివృద్ధి కార్యక్రమంలో అంతర్భాగం చేశారు.

**జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునర్నిర్మాణ కార్యక్రమం (జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్- జేఎన్ఎన్‌యూఆర్ఎం)**

- ఈ పథకాన్ని 2005, డిసెంబర్ 3న ప్రారంభించారు.
- ఎంపిక చేసిన 65 నగరాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలి.
- 100 శాతం నిధులను కేంద్రమే భరిస్తుంది.
- ఈ పథకం 7 సంవత్సరాలు అమల్లో ఉంది.

**రాజీవ్ ఆవాస్ యోజన (ఆర్ఏవై)**

- ఈ పథకాన్ని 2011, జూన్ 2న ప్రారంభించారు. మురికివాడలు లేని భారతదేశం విజన్‌తో ఈ పథకాన్ని రూపొందించారు.
- మురికివాడల్లో గృహవసతి, మౌలిక సదుపాయాలను అందిస్తుంది.
- మురికివాడలు ఏర్పడటానికి కారణమైన పరిస్థితులను సరిదిద్దడానికి అవసరమైన సంస్కరణలకు తోడ్పడుతుంది.
- దేశంలోని అన్ని నగరాలు, పట్టణ సముదాయాలకు వర్తింపజేశారు.
- జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ (నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్- ఎన్‌యూఎల్ఎం)
- గతంలో ఉన్న స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన (ఎస్‌జేఎస్ఆర్‌వై)ను ఎన్‌యూఎల్‌ఎంగా పునర్వ్యవస్థీకరించారు.
- ఈ పథకాన్ని 2013, సెప్టెంబర్ 23న ప్రారంభించారు.
- పట్టణ ప్రాంత పేదలకు స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ, స్వయం సహాయక గ్రూపుల ఏర్పాటు, సూక్ష్మరుణాలు మొదలైనవి కల్పిస్తారు.
- ఈ పథకంలో కేంద్రం వాటా 60 శాతం, రాష్ట్రం వాటా 40 శాతం.

**రాజీవ్ రిన్ యోజన (ఆర్ఆర్‌వై)**

- ఈ పథకాన్ని 2013లో ప్రారంభించారు.
- పట్టణ ప్రాంతాల్లోని పేదలకు సొంతిల్లు, నివసిస్తున్న ఇల్లు పునర్‌నిర్మాణానికి ఈ పథకం ద్వారా గృహ నిర్మాణ రుణాలను బ్యాంకుల నుంచి అందించి వడ్డీ రేటులో 5 శాతం సబ్సిడీ ఇస్తారు.
- ఈ పథకాన్ని ప్రధాన మంత్రి పట్టణ ఆవాస్ యోజన (2015)లో విలీనం చేశారు.

## ప్రాక్టీస్ బిట్స్

1. **'మురికివాడల రహిత భారతదేశం' రూపొందించడానికి ఏ పథకాన్ని ప్రారంభించారు?**
   1) ఇందిరా ఆవాస్ యోజన
   2) రాజీవ్ ఆవాస్ యోజన
   3) భారత్ నిర్మాణ్  4) పురా
2. **భారత ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ నగర పునర్‌నిర్మాణ యోజనను స్థాపించిన సంవత్సరం?**
   1) 2001  2) 2002
   3) 2003  4) 2005
3. **ఎన్‌యూఎల్ఎం ప్రధాన లక్ష్యం?**
   1) ఎగుమతుల ప్రోత్సాహం
   2) బ్యాంకుల సంస్కరణలు
   3) పట్టణ ప్రాంతాల్లో జీవనోపాధి కల్పించడం
   4) గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి కల్పించడం
4. **చదువుకున్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే పథకానికి (ఎస్ఈఈయూవై) సంబంధించి కింది వాటిలో సరైనవి?**
   ఎ. మొదట దీన్ని మహారాష్ట్రలో ఉద్యోగ హామీ పథకం (ఈజీఎస్)గా ప్రవేశ పెట్టారు.
   బి. 1986లో దీన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది
   సి. విద్యావంతులైన నిరుద్యోగ యువతను పరిశ్రమ, సేవ, వ్యాపారంలో స్వయం ఉపాధి వెంచర్లను చేపట్టేలా ప్రోత్సహించడం దీని ఉద్దేశం
   డి. విద్యావంతులైన యువత 18 నుంచి 35 ఏండ్ల మధ్య ఉండాలి
   1) సి, డి  2) ఎ, బి, సి
   3) బి, సి, డి  4) ఎ, డి
5. **పథకాలు, సంవత్సరాలను జతపర్చండి?**
   ఎ. ఎస్ఈఈయూవై  1. 1983
   బి. ఎస్ఈపీయూపీ  2. 1986
   సి. ఎన్ఆర్‌వై  3. 1989
   డి. పీఎంఆర్‌వై  4. 1993
   5. 1985
   1) ఎ-1, బి-2, సి-3, డి-5
   2) ఎ-1, బి-2, సి-3, డి-4
   3) ఎ-1, బి-3, సి-2, డి-4
   4) ఎ-2, బి-1, సి-3, డి-5
6. **వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలు ఎంత?**
   1) 50:50  2) 60:40
   3) 100:0  4) 75:25
7. **స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన పథకంలో ఏ పథకాలను విలీనం చేశారు?**
   ఎ. నెహ్రూ రోజ్‌గార్ యోజన
   బి. పట్టణ పేదల మౌలిక సేవల పథకం
   సి. ప్రధాన మంత్రి సమగ్ర పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం
   డి. ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన
   1) ఎ, సి, డి  2) ఎ, బి, డి
   3) ఎ, బి, సి  4) బి, సి, డి
8. **జాతీయ మురికివాడల అభివృద్ధి పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
   1) 1991  2) 1996
   3) 1993  4) 1998

**సమాధానాలు**

1-2, 2-4, 3-3, 4-1,
5-2, 6-1, 7-3, 8-2

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

